క్లుప్తంగా

కోదండరామ్‌కు శుభాకాంక్షల వెల్లువ



కోదండరామ్‌కు బొకే ఇస్తూ శుభాకాంక్షలు తెలిపిన వెంకట్‌రెడ్డి, రాజిరెడ్డి

తుక్కుగూడ: తెలంగాణ పొలిటికల్ జేఏసీ చైర్మన్, జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోదండరామ్ ఎమ్మెల్సీగా శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ పీఆర్టీయూ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పున్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తారి రాజిరెడ్డిలు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో నిర్వహించనున్న రాష్ట్ర మంత్రివర్గంలో విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

బంద్ ప్రశాంతం



తుక్కుగూడలో ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

తుక్కుగూడ: బంగ్లాదేశ్‌లో హిందువులపై చేస్తున్న దాడులను నిరసిస్తూ శుక్రవారం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో బంద్‌కు పిలుపునిచ్చారు. శ్రీశైలం జాతీయ రహదారిపై వ్యాపార, వాణిజ్య సంస్థలు మూసి వేయించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్‌గౌడ్ మాట్లాడారు. బంగ్లాదేశంలో హిందువులను వేధించి, మానసికంగా తీవ్ర ఇబ్బందులకు గురిచేయడం బాధాకరమన్నారు. ఈ దాడులను వెంటనే నిలిపివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కాంటేకర్ మధు మోహన్, కౌన్సిలర్లు బోధ యాదగిరిరెడ్డి, ఎం అశోక్, జె.సుధాకర్, శ్రీనివాస్ నాయక్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆకులమైలారంలో బాధితులకు నగదు అందిస్తున్న తిరుపతయ్య తదితరులు

కందుకూరు: మండల పరిధిలోని ఆకులమైలారంలో రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోయిన బాధితులకు శుక్రవారం ఆ గ్రామానికి చెందిన శంకరి తిరుపతయ్య రూ.5 వేల చొప్పున 30 కుటుంబాలకు రూ.1.50 లక్షలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇబ్బందుల్లో ఉన్న గ్రామస్తులను ఆదుకోవడంలో ఆత్మ సంతృప్తి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నందీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హుడాకాంప్లెక్స్: చెట్ల కొమ్మల తొలగింపు, మరమ్మతుల కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సరూర్‌నగర్ డివిజినల్ ఇంజినీర్ కే.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ విద్యుత్‌నగర్, కమలానగర్, రాక్‌టౌన్ ఫీడర్ల పరిధిలోని కాలనీలలో ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకూ, 1కేవీ కొహెడ గణేష్‌నగర్ ఫీడర్ల పరిధిలోని కాలనీలలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ, 11కేవీ ప్రజయ్‌నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ, 11కేవీ జనప్రియ కాలనీ ఫీడర్ పరిధిలోని కాలనీలలో మధ్యాహ్నం 1.30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ, 11కేవీ చిత్రా లేఅవుట్ ఫీడర్ పరిధిలోని కాలనీలలో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తారని ఆయన తెలిపారు.

పేదలకు వరం సీఎంఆర్‌ఎఫ్



చెక్కు అందజేస్తున్న సబితా ఇంద్రారెడ్డి

దిల్‌సుఖ్‌నగర్: సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరమని మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆర్‌కేపురం ఎన్టీఆర్‌నగర్‌కు చెందిన శ్రీనివాస్ ముదిరాజ్, విమల కుమారిలకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే జిల్లెలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల నగేష్, సాజీద్, మురళీధర్ రెడ్డి పాల్గొన్నారు.

నిర్మించినా.. నిరుపయోగమే!

- ఏడాది నుంచి ఖాళీగా మహిళా షాపింగ్ కాంప్లెక్స్
- కేటాయింపులో తీవ్ర జాప్యం
- పట్టించుకోని అధికార యంత్రాంగం



లెనిన్‌నగర్ రైతుబజార్ వద్ద ఖాళీగా దర్శనమిస్తున్న మహిళా షాపింగ్ కాంప్లెక్స్

మీర్‌పేట: మహిళా సాధికారత కోసం నిర్మించిన మార్కెట్ సముదాయ షాపులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. సంవత్సరంగా నిరుపయోగంగా ఉండి అతివల అభ్యున్నతి లక్ష్యానికి విఘాతం కలిగిస్తున్నాయి. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లెనిన్‌నగర్ రైతుబజార్‌లో మహిళల కోసం ప్రత్యేకంగా రూ.30 లక్షల అంచనా వ్యయంతో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేశారు. ఇందులో రెండు అంతస్తుల్లో కలిపి మొత్తం 14 షాపులను నిర్మించారు. గత సంవత్సరం ఏడు షాపులను నిర్మించినప్పటికీ లబ్ధిదారులకు కేటాయించకపోవడంతో అలంకారప్రాయంగానే మిగిలిపోతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే మహిళల కోసం కాంప్లెక్స్ నిర్మించడం హర్షించదగ్గ విషయమే అయినప్పటికీ ఏడాదిగా ఎవరికీ ఉపయోగపకుండా ఖాళీగా ఉండటంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో మార్కెట్ వ్యవస్థకు అధిక ప్రాధాన్యం ఉంటుంది. దీంతో స్వయం ఉపాధి కోసం ప్రయత్నించే మహిళలకు ఈ షాపులు ఉపయోగంగా ఉంటాయి. ప్రధాన రహదారికి ఆనుకుని నిర్మించిన మహిళా షాపింగ్ కాంప్లెక్స్‌లోని షాపులను వెంటనే అర్హులైన లబ్ధిదారులను గుర్తించి అందజేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. పై అంతస్తులో నిర్మించిన షాపులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసేలా కార్పొరేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

లబ్ధిదారులను గుర్తించాలి

అర్హులకు కేటాయిస్తాం

మహిళా షాపింగ్ కాంప్లెక్స్ షాపుల కేటాయింపునకు సంబంధించి ఇటీవల జరిగిన కౌన్సిల్ సమావేశంలో చర్చించి అర్హులకు అందజేయాలని నిర్ణయించారు. త్వరలోనే షాపులను కేటాయించడంతో పాటు పై అంతస్తులో పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేసి వాటిని కూడా అందజేస్తాం.

- వెంకన్న, డీఈ, మీర్‌పేట కార్పొరేషన్

కొత్తనగరం ఏర్పాటునకు చర్యలు

- హైదరాబాద్‌కు ప్రత్యామ్నాయంగా కందుకూరు
- మాజీ ఎమ్మెల్యే కేఎల్‌ఆర్



సమస్యలు తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే కేఎల్‌ఆర్ తదితరులు

కందుకూరు: హైదరాబాద్‌కు ప్రత్యామ్నాయంగా అన్ని వసతులతో ప్రపంచ స్థాయిలో కందుకూరు ప్రాంతంలో కొత్త మహానగరాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించనుందని మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నెట్ జీరో సిటీ ప్రాంతంలోని వావిళ్లకుంటతండా, బేగరికంచె, ఎన్టీఆర్ తండాల్లో ఆయన పర్యటించి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. భూములు కోల్పోయిన రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ట్రాఫిక్, కాలుష్యం, మురుగు నీటి వ్యవస్థ తదితర సమస్యలతో ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. దాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఇక్కడ నాలుగో సిటీగా ఈ ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి ప్రణాళికాబద్ధంగా ముందుకుసాగుతుందన్నారు. ప్రపంచ స్థాయి యూనివర్సిటీలను నెట్ జీరో సిటీలో ఏర్పాటు చేయడానికి సీఎం రేవంత్‌రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. స్పోర్ట్స్ యూనివర్సిటీ, క్రీడా ప్రాంగణాలు నిర్మించి ఒలంపిక్ స్థాయిలో శిక్షణ ఇచ్చేలా కృషి చేయనున్నామన్నారు. ఓఆర్ఆర్ నుంచి నేరుగా ఇక్కడికి చేరుకునేలా ఫ్లైఓవర్‌తో పాటు మెట్రో నిర్మాణం చేపట్టనున్నారు. దీంతో ఈ ప్రాంతం రూపు రేఖలు మారనున్నాయన్నారు. భూములు ఎవరూ అమ్ముకోవద్దని, భూముల ధరలు గజాల్లో పెరుగుతాయన్నారు. ఇక్కడ ఏర్పాటయ్యే కంపెనీలు గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు అయ్యేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు ఎస్.కృష్ణనాయక్, రాణాప్రతాప్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఎ.పాండుగౌడ్, జి.ప్రభాకర్‌రెడ్డి, చిర్ర సాయిలు, ఎండీ అఫ్జల్‌బేగ్, జి.ప్రభాకర్‌రెడ్డి, డి.శ్రీధర్‌ముదిరాజ్, రాంచంద్రారెడ్డి, ఎస్.పాండు, బి.భూపాల్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, కృష్ణ, సుధాకర్, రాంరెడ్డి, రూప్లానాయక్, జగన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం



కందుకూరు చౌరస్తాలో కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కందుకూరు: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీశైలం రహదారిపై ఆయన దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాజీ సభ్యులు బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు ఎస్.కృష్ణనాయక్ మాట్లాడుతూ మహిళలను కేటీఆర్ కించపర్చేలా మాట్లాడటం బాధాకరమన్నారు. కె.రాణాప్రతాప్‌రెడ్డి, ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్, సరికొండ పాండు, అనేగౌని పాండుగౌడ్, సొడపు వెంకటేష్‌గౌడ్, కె.విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్.రాంరెడ్డి, వినోద్‌చారి, సయ్యద్ అజీజ్, సరికొండ జగన్, ఈ.శ్రీకాంత్‌రెడ్డి, ఎ.జగదీష్, యుగంధర్‌గౌడ్, రాకేష్‌గౌడ్, బి.పాండురంగారెడ్డి, ఓ.వెంకటేష్, బి.సంజీవరెడ్డి, జి.యాదయ్య, పి.సుధాకర్‌రెడ్డి, కె.మదన్‌పాల్‌రెడ్డి, రా యిస్, ఎం.శేఖర్, ఏ.ప్రభు, నయీమ్, కృష్ణ, నిరంజన్, యాదగిరి, మల్లేష్, జ్ఞానేశ్వర్‌చారి పాల్గొన్నారు.

హ్యాండ్లూమ్ మేళాకు విశేష స్పందన



ఎగ్జిబిషన్‌లో కొనుగోలుదారుల సందడి

వనస్థలిపురం: వనస్థలిపురంలోని హుడా కమ్యూనిటీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా (ఎగ్జిబిషన్ అండ్ సేల్)కు నుంచి విశేష స్పందన లభిస్తోంది. మేళలో దుస్తులు, ఇతర ఉత్పత్తుల కొనుగోలుకు వనస్థలిపురం, పరిసర కాలనీల వాసులు ఆసక్తి చూపిస్తున్నారు. మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, భాగల్‌పూర్, డిజైనర్, కాంతావర్క్, హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్, లినెన్, కలంకారీ, బెంగాల్ కాటన్, లక్నో చికాన్, బనారస్ చీరలు అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు అక్బర్ అలీ తెలిపారు.

ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత

ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠోత్సవంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తదితరులు

మహేశ్వరం: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత ఉంటుందని మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నాగుల్‌దోన తండాలోని పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్‌లు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

పహాడీషరీఫ్: జల్‌పల్లి మున్సిపాలిటీకి చెందిన ఎనిమిది మందికి మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను శుక్రవారం అందజేశారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులు గణేష్, సయ్యద్ అబ్దుల్ ఖాదర్, అంజమ్మ, నసీన్ సుల్తానా, షేక్ అహ్మద్, యాసీన్, నాగేశ్వర్ రావు, యంజాల రాజమణిలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపాలిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు షర్ఫుద్దీన్ హామెద్, యంజాల జనార్దన్, అర్జున్, సయిద్ పటేల్, పోలెమోని నాగేష్ ముదిరాజ్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ముంపు కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే



పహాడీషరీఫ్: చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సబితారెడ్డి

హుడాకాంప్లెక్స్: ఎస్ఎన్‌డీపీ నాలాల కోసం గత ప్రభుత్వం మంజూరు చేసిన రూ.6 కోట్ల నిధులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుని కాలయాపన చేస్తోందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు. గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ముంపునకు గురైన సరూర్‌నగర్ డివిజన్ ఎస్‌బీఐకాలనీలో శుక్రవారం ఎమ్మెల్యే కాలనీవాసులతో కలిసి పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్ఎన్‌డీపీ నాలాల నిర్మాణానికి కోట్లాది రూపాయలు మంజూరు చేయించిందని గుర్తుచేశారు. ప్రజా సమస్యలు పరిష్కరించేలా కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఆమె సూచించారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నాయకులు లోకసాని కొండల్‌రెడ్డి, ఋషి, సర్కిల్ అధికారులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించండి

రాష్ట్ర కార్యదర్శి సీతారాములు



మాట్లాడుతున్న సీతారాములు తదితరులు

మంచాల: గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి సీతారాములు పేర్కొన్నారు. 18న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న గీతన్నల చైతన్య యాత్రను జయప్రదం చేయాలని ఆయన కోరారు. శుక్రవారం మంచాల మండల కేంద్రంలోని ఓ పంక్షన్ హాల్లో నిర్వహించిన కల్లు గీత కార్మిక సంఘం మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతీ సంవత్సరం ఆగస్టు 16 తేదీ నుంచి 18వ తేదీ వరకూ సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకుని ఆయా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. గీతన్నల చైతన్య యాత్ర నిర్వహించనున్నామని తెలిపారు. మహేష్, యాదయ్య, సుధాకర్, బాబయ్య, శ్రీనివాస్ గౌడ్, సాయి కుమార్, వీరేశ్ గౌడ్, నాగరాజుగౌడ్, వెంకటేష్, భాస్కర్, నవీన్, నితిన్ పాల్గొన్నారు.

మాడ్గులలో..

మాడ్గుల: సర్వాయి పాపన్న గౌడ్ జయంతికి తరలిరావలని పాపన్న గౌడ్ ఉత్సవ కమిటీ చైర్మన్ కొత్త పాండు గౌడ్, కన్వీనర్ కొప్పుల జగన్ గౌడ్ పిలుపునిచ్చారు. అవురుపల్లి గ్రామం నుంచి పాపన్న గౌడ్ శోభయాత్ర మాడ్గుల మండల కేంద్రం వరకు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

ప్రారంభమైన నాటిక పోటీలు

వనస్థలిపురం: తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ అండ్ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సౌజన్యంతో తెలంగాణ రాష్ట్ర రంగస్థల కళాకారుల అభిమాన సమాఖ్య ఆధ్వర్యంలో వనస్థలిపురం ఎన్జీవోస్ కాలనీలోని చంద్రకళా వేదికపై నాలుగు రోజులపాటు నిర్వహించనున్న నవమ ఆహ్వాన పౌరాణిక పద్యనాటిక పోటీలు గురువారం రాత్రి ప్రారంభమయ్యాయి. మొదటి నాటకంగా కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన నవక్రాంతి కల్చరల్ అసోసియేషన్ వారు ప్రదర్శించిన భక్త ప్రహ్లాద, రెండవ నాటకంగా ఖమ్మం కల్చరల్ అసోసియేషన్ వారు ప్రదర్శించిన బ్రహ్మర్షి విశ్వామిత్ర ఆహుతులను విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో రంగస్థల కళాకారుల సమాఖ్య కన్వీనర్ వి.వి.సుబ్బారావు, అధ్యక్షులు పంపన వెంకటేశ్వర్‌రావు, కృష్ణమూర్తి, సత్యనారాయణ, వర్ధని, సీతారామయ్య, సీహెచ్‌వీఆర్‌కే.మూర్తి, హరినాథ్, రోశయ్య చౌదరి పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి



పోలీసు సిబ్బందిని సన్మానించిన అధికారులు

హయత్‌నగర్: పోలీసులు తమ విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని వనస్థలిపురం ఏసీపీ కాశిరెడ్డి అన్నారు. హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు చెందిన పలువురు ఎస్ఐలు, సిబ్బంది బదిలీపై వెళ్లగా శుక్రవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ... పోలీసు వృత్తి ఎంతో ఒత్తిడితో కూడుకున్నదని దానిని జయించేందుకు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. కుటుంబంతో పాటు సమాజ బాధ్యతలు సక్రమంగా నిర్వహించినప్పుడే పోలీసు వృత్తికి న్యాయం జరుగుతుందన్నారు. ఇన్‌స్పెక్టర్లు రామకృష్ణ, అశోక్‌రెడ్డి అంజిరెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

ముంపు సమస్య పరిష్కారానికి కృషి



హస్తినాపురంలో పర్యటిస్తున్న హేమంత్ కేశవ్ పాటిల్

హస్తినాపురం: హస్తినాపురం డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ద్వారా చేపడుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేసేలా కృషి చేస్తానని ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్‌పాటిల్ అన్నారు. శుక్రవారం హస్తినాపురం డివిజన్ పరిధి జిల్లా పరిషత్ రోడ్డులోని పంచాయతీరాజ్ టీచర్స్ కాలనీలో కార్పొరేటర్ సుజాతానాయక్‌తో కలిసి ఆయన పర్యటిస్తూ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా హేమంత్ కేశవ్ పాటిల్ మాట్లాడుతూ.. భారీ వర్షాలు వస్తే వరద ముంపు సమస్య ఏర్పడుతుందని అలాంటి సమస్య లేకుండా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. పనులు పూర్తి చేసేందుకు కాలనీలో ల్యాండ్ సమస్య ఉందని ఆ సమస్యనూ పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీ జకియా సుల్తానా, ఎస్ఈ అశోక్‌రెడ్డి, ఏఈ కార్తిక్, హేమూనాయక్ , ఏసీపీ గజానంద్, నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, సాయిరెడ్డి పాల్గొన్నారు.

కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు బాధాకరం

- మాజీ మంత్రి దిష్టిబొమ్మ దహనం
- మహిళలకు క్షమాపణ చెప్పాలి



ఇబ్రహీంపట్నం: కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న మహిళలు

ఇబ్రహీంపట్నం: మహిళలను కించపరిచేవిధంగా అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను శుక్రవారం ఇబ్రహీంపట్నంలో మహిళ కాంగ్రెస్ ఆధ్వర్యంలో దహనం చేశారు. భేషరతుగా క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

ఆమనగల్లు: ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేస్తున్న మహిళలను కించపరిచేలా మాట్లాడిన కేటీఆర్ వెంటనే క్షమాపణ చెప్పాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్, మాజీ అధ్యక్షుడు మండ్లి రాములు, పట్టణ అధ్యక్షుడు మానయ్యలు డిమాండ్ చేశారు. ఆమనగల్లు పట్టణంలోని జాతీయ రహదారి రాజీవ్ చౌరస్తా వద్ద దిష్టిబొమ్మ దహనం చేశారు. ధనుంజయ, కృష్ణనాయక్, విజయ్, ఖాదర్, శ్రీశైలం, బాబా, మెడిగడ్డ రవీందర్‌నాయక్, ఎంగలి ప్రసాద్, పాల్గొన్నారు.

కడ్తాల్‌లో..

కడ్తాల్: కేటీఆర్ అనుచిత వాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ శ్రీశైలం–హైదరాబాద్ జాతీయ రహదారిపై కాంగ్రెస్ నాయకులు దిష్టిబొమ్మ దహనం చేశారు. డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యానాయక్, పాండునాయక్, హన్మానాయక్, తదితరులు పాల్గొన్నారు.

మాడ్గుల: మాడ్గుల మండలంలోని చౌరస్తాలో దిష్టిబొమ్మ దహనం చేశారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై కేటీఆర్ అనుచితంగా మాట్లాడటం అవమానకరంగా ఉందన్నారు. మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు యాదయ్యగౌడ్, మాజీ సర్పంచ్ జంగయ్య, దేవయ్య, భాస్కర్, శరత్ రెడ్డి పాల్గొన్నారు.



ఆమనగల్లులో..



కడ్తాల్‌లో..



మాడ్గులలో కాంగ్రెస్ నాయకులు

వాటర్ ఫిల్టర్ ప్రారంభం



ఫిల్టర్‌ను ప్రారంభించిన మల్‌రెడ్డి తదితరులు

మంచాల: కాగజ్ ఘట్ గ్రామంలో శుక్రవారం వీఆర్ వన్ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన తాగునీటి ఫిల్టర్‌ను కాంగ్రెస్ నాయకుడు మల్‌రెడ్డి అభిషేక్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆర్‌వన్ ఫౌండేషన్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో తాగునీటికి ఫిల్టర్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మంచాల పోలీస్ స్టేషన్లో కూడా తాగునీటి ఫిల్టర్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఐ బాబ్యానాయక్, పీఏసీఎస్ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, వీఆర్‌వన్ ఫౌండేషన్ చైర్మెన్ అజిత వెంకటేశ్వర రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, రమాకాంత్‌రెడ్డి, కావలి శ్రీనివాస్, ఎడ్మా నరేందర్ రెడ్డి, గుడిమల్ల చంద్రయ్య, అశ్వల బాలరాజు, పరమేష్, వెంకటేష్, శిల్పారెడ్డి, వాజీద్ తదితరులు పాల్గొన్నారు.